## కార్పొరేట్ స్థాయి లో విద్యా బోధన

### - టాలెంట్ టెస్టుల్లో టాపర్లుగా నిలుస్తున్న విద్యార్థులు



మండల టాపర్ లను అభినందిస్తున్న హెచ్‌యం ఉపాధ్యాయులు

**చిలుకూరు డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఇంగ్లిష్, తెలుగు మీడియంల లో ఉపాధ్యాయులు బోధించడంతో విద్యార్థులు పోటీ పరీక్ష ఏదైనా అన్నింటా ప్రతికనబరుస్తూ టాపర్స్ గా నిలుస్తున్నారు కార్పొ రేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లిష్ మీడియంలో సైతం సత్తా చాటుతున్నారు. గతంలో పనిచేసిన చలసాని శేఖర్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి ఉపాధ్యాయులు పోటీలు పడి విద్యార్థుల్లో మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేశారు. తర్వాత వచ్చిన ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి పాఠశాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ, విద్యార్థుల ఆలోచన తగ్గట్టుగా విద్యాబోధన చేయిస్తున్నారు. దీంతో ఒకప్పుడు పదవ తర గతిలో ఫలితాలు వెనుకబడ్డ ఈ పాఠశాల ప్రస్తుతం మంచి విద్యనందిస్తూ ఆదర్శ పాఠశాల గ మారింది. ప్రధానోపాధ్యాయుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావంతో నేడు ఆ పాఠశాల విద్యార్థులు పోటీ పరీక్షలో రాష్ట్ర, జిల్లా, మండల టాపర్ లు గా రాణిస్తున్నారు.కాగా, ప్రభుత్వం ఇటీవల నిర్వహిస్తున్న వరుస టాలెంట్ టెస్టుల్లో చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులే టాపర్స్ నిలవడంతో విద్యాబోధన ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకు ముకి టాలెంట్ టెస్టులో తెలుగు ఇంగ్లీష్ మీడియంలో మండల టాపర్స్ నిలిచారు. అదే విదంగా గణితం టాలెంట్ టెస్టులో,మండల స్థాయి టాలెంట్ టెస్టులో కూడా మండల టాపర్స్ నిలిచి సత్తా చాటారు.ఇక ఎన్ఎంఎంఎస్ పరీక్షలో దాదాపుగా ఈ పదేళ్లలో 100 మందికి పైగా విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెరిట్ స్కాలర్షిప్ ఎంపికయ్యారు. రైటప్ - ఎచ్ యం కరుణాకర్ రెడ్డి 15 చిలుకూరు 2ఉపాధ్యాయుల సమష్టి కృషితో సాధ్యం - ఎచ్, యం కరుణాకర్ రెడ్డి చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేస్తుం డడం, సమిష్టి కృషితో ప్రతి టాలెంట్ టెస్టులో మా పాఠశాల విద్యార్థు లు టాపర్లుగా నిలుస్తు న్నారని ఎచ్ యం కరుణాకర్ రెడ్డి తెలిపారు.ప్రతి ఏడాది 10 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ కు ఎంపిక అవుతున్నారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

**కోదాడ, డిసెంబర్ 15, (ఆంధ్ర ప్రభ):** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని పలువురు వైశ్య సంఘ నాయకులు పేర్కొన్నారు ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం, అవోపా, వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని ప్రధాన రహదారిపై గల పాత ఎంపీడీవో ఆఫీస్, ప్రధాన రహదారులపై గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో సాధించలేనిది ఏమీ లేదన్నట్టుగా వైశ్య జాతికి చెందిన పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తృణప్రాయంగా తన ప్రాణాలను అర్పించిన మహనీయుడన్నారు ఆశయాన్ని సాధించేందుకు పట్టుదలగా కృషి చేస్తే సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి అన్నారు నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడుస్తూ సమాజ హితం కోసం తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు అదేవిధంగా పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించడం హర్షనీయమన్నారు ఈ సందర్భంగా సంఘాల తరపున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమర్రి నారాయణరావు, గరినే శ్రీధర్ తెల్లాకుల వెంకటేశ్వర్లు పైడిమర్రి వెంకట్ నారాయణ రాయపూడి వెంకట్ నారాయణ ఇరుకుల్ల చెన్నకేశవరావు పందిరి సత్యనారాయణ యాద సుధాకర్ వంగవీటి గురునాథం గాదంశెట్టి శ్రీనివాసరావు గరిడేపల్లి లక్ష్మణరావు ఇమ్మడి అనంత చక్రవర్తి బెలిదే భరత్ కుమార్ వంగవీటి భరత్ చంద్ర నాగఆకిల్ ఓరుగంటి పాండు నీలా సత్యనారాయణ పైడిమర్రి సతీష్ కుమార్ వెంపటి ప్రసాద్ మేళ్లచెరువు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

## ఎత్తిపోతల పథకంలో పాత సిబ్బందిని కొనసాగించాలి

**మునగాల, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** నాగార్జునసాగర్ ఎడమకాలపై గల లిఫ్ట్ ఎత్తిపోతల పథకాలలో ఎన్నో ఏళ్ల నుండి చాలీచాలని వేతనంతో వెట్టి చాకిరీ చేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గత 25 సంవత్సరాల నుండి ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న ఆపరేటర్లు లస్కర్లు వాచ్మెన్ లను యధావిధిగా కొనసాగిస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు .వారి స్థానంలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నూతనంగా ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని వారుఅన్నారు, ఎత్తిపోతల పథకాలను నమ్ముకుని చాలీచాలని వేతనంతో ఎంతోమంది సిబ్బంది పనిచేస్తున్నారని నేడు నూతనంగా ఏజెన్సీ ద్వారా నియామకాలు చేపడితే గతంలో పనిచేసిన పాత సిబ్బంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపరిస్తుందన్నారు.కావున ప్రభుత్వం పాత సిబ్బందిని కొనసాగించాలని కోరారు, ఎత్తిపోతల పథకంలో పాత సిబ్బందిని కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవాలని లేనియెడల తాము పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.



ఉడుం కృష్ణ

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



సిపిఎం నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు

**మునగాల డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సందర్భంగా వివిధ ఇండ్లను పరిశీలించడం జరిగింది అనంతరం ఆయ న మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని వాగ్దానం చేసి నేటికీ సంవత్సరకాలం అవుతున్న ఆ వాగ్దానం అమలు కాలేదని ఆ హామీని వెంటనే అమలు చేయాలని వారు అన్నారు.. రాష్ట్రం లో గత పది సంవత్సరాలుగా అనేకమంది పేదవాళ్లు నేటికీ పూరి గుడిసెలో ఉంటూ జీవనం సాగిస్తు న్నవారు చాలామంది ఉన్నారని వారికి తక్షణం ఇందిర మ్మ ఇండ్లు మంజూరు చేయాలనివారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు అమలు చేస్తానని పేదవారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారన్నారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామాలలో పేద బడుగు బలహీన వర్గాల వారు పూరి గుడిసెలలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని అట్లాంటి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పేదల కోసం పేద ప్రజల కోసం సిపిఎం పార్టీ అనునిత్యం పోరాటాలు చేస్తుందని పేదల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య శాఖ కార్యదర్శి నందిగామ సైదులు మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న వైస్ సర్పంచ్ రావులపెంట బ్రహ్మం మిట్టగనుపుల సైదులు ములకలపల్లి సైదులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు


**ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ - వేలం ప్రకటన**

యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్ ఫినా) వారు అనేకసార్లు నోటీసులు ఇచ్చిన తరువాత కూడా సంబంధిత ఖాతాదారులచే గడువు మీరిన లేదా చెల్లించుటలో విఫలమైన లేదా మార్జిన్ మీరిన ఖాతాలకు (దిగువ తెల్పిన) చెందిన బంగారు ఆభరణాల యొక్క వేలం నిర్వహించుటకు నిర్ణయించినారు. శుక్రవారం 27-12-2024 ఉ॥ 10.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల మధ్యన దిగువ పేర్కొన్న సంబంధిత శాఖల వద్ద వేలం నిర్వహించబడును. ఇది వేలం ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుంది.

**MIRYALGUDA:** 8689244777 **FEDGL00420**010535, 010536, 010541, 010567, 010569, 010571, 010576, 010584, 010614, 010618, 010623, 011898, 011903, 011906, 011912, 011915, 011918, 011947
**SURYAPET:** 8684223777 FEDGL00400012090, 012091, 012101, 012103, 012114, 012118, 012140, 012142, 012151, 012158, 013256, 013281

ఒకవేళ ప్రదేశం లేదా తేదీలలో మార్పు ఉంటే, మా వెబ్‌సైట్ **www.fedfina.com** పై ప్రదర్శించబడును. పాల్గొనే బిడ్డర్లందరికీ వారిచే సమర్పించబడిన బిడ్ల యొక్క అంగీకారం లేదా తిరస్కారానికి సంబంధించి తదుపరి తెలియజేయడం జరుగుతుంది. వారి ఆభరణాలను విడుదల చేయదలచిన ఖాతాదారులు వారిచే ఆభరణములు తనఖా ఉంచిన బేస్ శాఖ వద్ద దర్శించగలరు. లేదా 26-12-2024న లేదా ఆలోపు పైన పేర్కొనబడిన నెంబర్ వద్ద సంప్రదించగలరు.

వేలం సంబంధిత శాఖల వద్ద నిర్వహించబడును. ఏ కారణాలచేతనైనా ఇవ్వబడిన గడువు తేదీన వేలం పూర్తికానియెడల దానికి సంబంధించి వేలం మా వెబ్‌సైట్‌పై వివరాలు ప్రదర్శించిన తరువాత జిల్లా స్థాయి శాఖ వద్ద తదుపరి పని రోజులలో నిర్వహించబడును. దీనికి సంబంధించి ఎటువంటి తదుపరి సమాచారం ఇవ్వబడదు.

నల్గొండ: 16-12-2024

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు
సం/- అధీకృత సంతకందారు


## నడిగూడెం చేరుకున్న బైక్ ర్యాలీ

**నడిగూడెం, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** జనవరి 19వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో హైదరాబాదు నందు నిర్వహించే మాదిగ మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 13 న మోతె మండలంలో చేపట్టిన బైక్ ర్యాలీ మోతె,మునగాల మండలాలలోని గ్రామాలలో మాదిగలను చైతన్య పరుస్తు ఆదివారం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామానికి చేరుకుంది.

ఈ సందర్భంగా కగిత రామచంద్రపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబుమాదిగ మాట్లాడరు. .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు మాదిగ, నడిగూడెం మండల అధ్యక్షులు కొత్తపల్లి నరహరి మాదిగ, చిలుకూరు మండల అధ్యక్షులు బొలేపొంగు కాశయ్య మాదిగ,నారకట్ల ప్రసాద్ మాదిగ,పిడమర్తి వెంకటనారాయణ మాదిగ అమరారపు రాజు మాదిగ,మాదిగ మహిళలు గ్రామ మాదిగ పెద్దలు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు
పాల్గొన్నారు..


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512681 | మిర్యాల మృత్యుంజయ | తండ్రి సత్తయ్య | 6-145/2 ఇం.నెం యెల్లంకి పోస్ట్, యెల్లంకి రామన్నపేట్ నల్గొండ, ఆంధ్రప్రదేశ్-508113 | 14-08-2024 | 210210 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942512688 | మిర్యాల మనోహర్ | తండ్రి మిర్యాల | 6-145/2 పాతకొట్ల, యెల్లంకి, మండలం రామన్నపేట్, నల్గొండ, తెలంగాణ-508113 | 14-08-2024 | 184338 |

**వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్